

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## కెజిబివి పాఠశాలల్లో ఉన్నత విద్యను బోధించాలి

**మాజీ సర్పంచ్ సౌమ్య, జానకిరామ్**

**కుల్కచర్ల, జనవరి 4, ప్రభాతవార్త:** కేజీబీవీ, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలలో ఉన్నతమైన విద్యను అందించాలని మాజీ సఆర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, దిశా అడ్వైజరీ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను వారు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఒక్క గురువులకే ఉందని విద్యార్థులు, విద్యార్తినిల పట్ల సఖ్యతభావంతో మెలుగుతూ చదువు పట్ల ఇష్టం పెరిగేలా మలుచుకోవాలని వారు సూచించారు. మెనూ ప్రకారం భోజన వసతి కల్పిస్తున్నారా అని, అవి రుచికరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థి ంలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల క్రమశిక్షణ పట్ల ఎస్ఓ దేవి కిషన్ నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జెమిని సురేష్, బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం, మాజీ వార్డ్ మెంబర్ కాటన్ పల్లి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహబంధం పెంపొందుతుంది

**మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 4,ప్రభాతవార్త:** క్రీడలతో క్రీడాకారుల స్నేహబందం పెంపొందుతుందని షాద్‌నగర్ మాజి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతల నుంచి క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నేడు ఎంతో మంది గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగారని అన్నారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, మాజి వైస్ ఎంపిపి రాజేష్‌పటేల్, మాజి సర్పంచ్ బాబురావు, మాజి ఎంపిటిసి సత్యప్రమోద్‌రావు, మాణెయ్య, రాములు, నాయకులు జబ్బార్, శేఖర్, పాండు, నర్సింహులు, వెంకట్‌రాములు, మోతిలాల్, సలీమ్, గౌస్, సత్యం, చందు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రచారం కల్పించాలి**

**గురుకులాల్లో ఆహార నాణ్యతపై తనిఖీలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రిం చేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధా న్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెం చామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయముతో ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రత వారోత్స వాలపై అవగాహనా కల్పించాలని అధికారులకు సూచించారు. అధికారులందరితో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ సుధీర్, రవాణాశాఖ అధికారి వెంకట్ రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ శ్రవణ్ ప్రకాష్, వికారాబాద్ ఆర్టీసీ డీపో మేనేజర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలను నియంత్రించేందుకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**మేడ్చల్ కలెక్టర్ గౌతమ్**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న డిటిఓ, ఆర్అండ్‌బి ఈఈ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. శనివారం నగరం నుంచి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో, రవాణాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించటానికి పటిష్టమైన చర్యలు తీసుకోవటానికి, ప్రజలకు అవగాహణ కల్పించటానికి రోడ్డు భధ్రతా మాసోత్స వాలను విజయవంతంగ నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి సూచించారు. రోడ్డు భధ్రతా విషయంపై ప్రమాదాల నివారణకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు, రోడ్లలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భధ్రత ప్రమాణాలను పాటించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు భధ్రతా మాసోత్స వాలు నిర్వహించాలని సూచించారు. గురుకుల పాఠశాలలను అధికారులు సందర్శించి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పలు అంశాలపై మంత్రి సమీక్షించారు. దీనిలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వారిలో కలెక్టర్ గౌతమ్‌తో పాటు అదనపు కలెక్టర్ రాధికగుప్త, జిల్లా రవాణాశాఖ అధికారి, ఆర్అండ్‌బి అధికారి, పంచాయతీరాజ్, డిపిఓ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో అఖిలపక్ష నాయకుల నిరసన

**అంబేద్కర్ దిమ్మెను తొలగించిన వారిపై చర్యలు చేపట్టాలి**



**తలకొండపల్లి జనవరి 4, ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ దిమ్మెను తొలగించినందుకు అఖిలపక్షం ఆధ్వర్యంలో నల్ల బ్యాచిలు ధరించి అధికారులపై చర్యలు చేపట్టాలని నిరసన చేయడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆర్ ఎం బి, డి ఈ, ఏ ఈ, నీ తక్షణమే తొలగించాలని తలకొండపల్లి మండల ప్రజా అభిప్రాయం లేకుండానే అంబేద్కర్ దిమ్మెను తొలగించిన ఆర్,ఎంబి అధికారుల పై చర్యలు చేపట్టాలని కోరారు. సుమారుగా ఐదు రోజుల నుంచి హైడ్రామా చేస్తున్న అధికారులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం మరియు వివిధ పార్టీల నాయకులు కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత జోతయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జోగు రమేష్, అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు సుధాకర్,...

# మధురాపురం జ్ఞాపకం మరువలేను

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**మంత్రికి ఘన స్వాగతం పలికిన మధురాపూర్ ప్రజలు**



మహిళా సంఘాలకు రూ.50 కోట్ల చెక్కును అందజేస్తున్న మంత్రి సీతక్క

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 4 :** మధురాపురం గ్రామ ప్రజల మధుర జ్ఞాపకాన్ని గుర్తించుకుంటానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురం గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమాల కోసం పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రి సీతక్క, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గ్రామస్థులు భారీ స్వాగతాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ మహిళలు గ్రామ పొలిమేరలో బోనాలతో మంత్రికి స్వాగతం పలికారు. మంత్రికి మహిళలు తిలకం దిద్ది గ్రామంలోకి ఆహ్వానించారు. గ్రామంలో సుమారు రూ.8 కోట్ల నిధులతో కమ్మదనం నుండి మధురాపురం, శేరిగూడ వరకు బీటీ రోడ్డు నిర్మించేందుకు మంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనాన్ని మంత్రి, ఎమ్మెల్యే శంకర్ ఇరువురు కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామ మహిళా సమాఖ్య భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం రూ.50 కోట్ల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగ్రాతి బాల్‌రాజ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, గ్రామ యువ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, పుల్లారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, చంద్రబాబు తదితరులు మంత్రికి విజ్ఞాపన పత్రం అందజేశారు. మదురాపుం గ్రామం నుండి హేమాజీపూర్ వరకు మూడు కిలోమీటర్ల రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో మూడు కిలోమీటర్లు శేరిగూడ నుండి ఇప్పలపల్లి వరకు కూడా బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. మధురాపురం గ్రామంలో ఒక పశువుల దవాఖానాతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో మంత్రి కోరారు. అయితే మంత్రి స్పందిస్తూ గ్రామంలో సీసీ రోడ్లు, రోడ్ల సమస్యను తీర్చుతానని భరోసా ఇచ్చారు. పశువుల దవాఖాన విషయాన్ని ఎమ్మెల్యే శంకర్‌తో ప్రస్తావించి మంజూరు చేస్తానని చెప్పారు.

**మంత్రిపై మధురాపురం వాసుల పూల వర్షం**

గ్రామంలో మంత్రి పర్యటిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మంత్రి పతక్క, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రచా రరథంలో కార్యక్రమాలకు తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాశీనాథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, మరో అధికారి సురేష్, షాద్‌నగర్ ఆర్డీవో సరిత, తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో బన్సీలాల్, వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.

**మహిళలను కోటీశ్వరులను చేయడమే సిఎం లక్ష్యం**

**నందిగామ జనవరి 4 ప్రభాతవార్త** మహిళా సంఘాలకు పెద్దపీట వేసి వారిని వ్యాపా రవేత్తలుగా ప్రోత్సహించి ఆర్థిక స్వాలంబన దిశగా నడిపించడమే లక్ష్యయంగా సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ కంకణం కట్టుకుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నందిగామలో రూ.26 కోట్లా 4 లక్షలతో బీటీ రహదారులకు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చేగూరు వినాయక ఫంక్షన్ హాల్‌లో



మాట్లాడుతున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంగా దూసుకుపోతుందన్నారు. బిఆర్ఎస్ కుటుంబ పాలనలో రాష్ట్రం అతలాకుతులమైందని, 33 వేలకోట్ల ఆర్థిక భారం మోపి అప్పుల ఊబిలోకి నెట్టిందని ధ్వజమెత్తారు. మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా పయనించాలనే దృక్పథంతో ప్రభుత్వం వారికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. చేగూరును మండలం చేయాలని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మంత్రికి విన్నవించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో ప్రగతి పథంలో నడిపేందుకు కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ , మాజీ ఎంపీపీ ఎం ప్రియాం క, తాసిల్దార్ రాజేశ్వర్ , ఎంపీడీవో సుమతి, కాం గ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, జిల్లెల్ల రామ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, పసుల బుచ్చయ్య, ఎం అంజన్ గౌడ్, మంకాల శ్రీశైలం, బుయ్యని వీరేందర్, గుండాల వేణుగోపాల్, తుల సి రామ్, చిందం నర్సింలు, సాలయ్య, కావలి కృష్ణ, సూక్య నాయక్, విగ్నేష్ రెడ్డి, నవీన్ గౌడ్, జంగయ్య, ఏకుల అంజయ్య, కేశ మోని ఆంజనేయులు ఉన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**



కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ హామీ ఇచ్చారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సభాపతి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే, కొత్తగా నూతన పథకాలను తీసుకువస్తూ ప్రజల సంక్షేమ, అభివృద్ధి దిశగా ప్రభుత్వ పని చేస్తున్నట్లు సభాపతి తెలిపారు. రైతు భరోసాలో భాగంగా పరిమితి లేకుండా సాగు చేసే ప్రతి భూమికి సంక్రాంతి నుండి రైతు భరోసాను వర్తింప చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ కార్డు ఉన్న లబ్ధిదారులకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందజేయనున్నట్లు సభాపతి తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గానికి 12 వేల ఇండ్లు మంజూరు అయ్యాయని, మరో విడతలో మరిన్ని ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేయించి అందజేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం పైన, మాపైన ప్రజల ఆశీస్సులు, దేవుని దీవెనలు ఉండేలా ప్రార్థించాలని సభాపతి కోరారు. ముందుగా మార్కెట్ కమిటీ భవన ఆవరణలో 70 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన మరమ్మతులు, మార్కెట్ యార్డులో షెడ్ లకు, కార్యాలయానికి విద్యుద్దీకరణ మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు. ముందుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు సభాపతి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సిబ్బంది సభాపతికి నాగలిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కిషన్‌నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్డీవో వాస్తు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం

**మాడ్గుల,జనవరి 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల, కళాశాలలకు వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని మాడ్గుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి అన్నారు. మాడ్గుల జూనియర్ కళాశాల, ప్రభుత్వపాఠశాలల్లో అధనపు గదుల నిర్మాణం, సౌకర్యాల పెంపుకు రూ.10.43కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారికి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టించుకునేవారు కరువై సర్కారు బడులు,ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కనీస వసతులు కరువై పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి జడ్.పి.హెచ్.ఎస్, ఎంపిపిఎస్ లలో మా సొంత నిధులతో పాటు , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు 25 లక్షల రూపాయలు, మన ఊరు మనబడి ద్వారా 50 లక్షలు, వందేమాతరం ఫౌండేషన్ ద్వారా 20 లక్షల రూపాయలతో పాటు పలువురు ఎన్ ఆర్ ఐలు, దాతల సహకారంతో కోటి రూపాయలకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులు చెప్పట్టడం జరిగింది. మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ఎంపిపిఎస్ తో పాటు కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయం, జె.పి.నగర్, పెద్ద మాడ్గుల , నర్సాయపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో వసతుల కల్పన, అధనపు గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి గారి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 10కోట్ల 43 లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం హర్షదాయకం. ఇట్టి నిధుల్లో పాఠశాలల్లో వసతుల కల్పనకు 8.43 కోట్లు మంజూరు చేయగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అధనపు గదుల నిర్మాణం, మరమ్మత్తులకు 2కోట్ల రూపాయలు మొత్తంగా10.43 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి గారికి మాడ్గుల మండల ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము. రాబోవు రోజుల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరుచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్, చేవెళ్ల ఎమ్మెల్యే

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**షాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభాలు అర్జిస్తారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని అప్పల్లిగూడా గ్రామంలో శ్రీరామ్ రెడ్డి, రిత్విక్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఉద్యానశాఖ సహకారంతో మెగా ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటల సాగు యజమాన పద్ధతులు ఉపాధి హామీ పథకంలో పండ్లతోటల పెంపకం తదితర పథకాల కు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, అందుకు సంబంధించిన వివరాలు హార్టికల్చర్ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం హార్టికల్చర్ అధికారి సురేష్ రెడ్డి పంటల సాగు విషయమై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సరదానగర్ ఏఎంసి చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు, ఏడిహెచ్ కిషన్ రావు, ఏడిఏ సురేష్ బాబు, ఎంపీడీవో అపర్ణ, ఏవో వెంకటేశం, చేవెళ్ల తాసిల్దార్ కృష్ణయ్య, డిటి మధు, ఉద్యానవన శాఖ అధికారి కీర్తికృష్ణ, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, రాఘవరెడ్డి, చేవెళ్ల స్వామి, వెంకటరెడ్డి, చెన్నయ్య, రాహుల్ గుప్తా, రవీందర్ నాయక్, గౌరీశ్వర్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




మాట్లాడుతూన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మర్పల్లి జనవరి04, ప్రభాతవార్త:** ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభూత్వం ఇచ్చిన ప్రతి హామిని విడతల వారిగా నెరవేరుస్తామని వికారాబాద్ శాసన సభ్యులు అసెంబ్లీ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు.శనివారం నాడు మర్పల్లి మండలంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ మఖ్యమంత్రి సహాయ నీధి చెక్కులను పంపిణి చెశారు. తుమ్మలపల్లి గ్రామంలో డ్రైనేజీ,సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని కనీసం జీతాలు ఇవ్వలేని స్థితికి తీసుకువచ్చారని ఇచ్చిన హామిలను నెరవేరుద్దామంటే డబ్బులు లేవని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని అన్ని సంక్షేమ పథకాలను విడుదలవారిగా అందిస్తామన్నారు. సాగులో ఉన్న ప్రతి రైతుకు సంకాంత్రికి రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామన్నారు. భూమిలేని నిరుపేదలకు 12000 రూపాయలను సంక్రాంతి నాడు అందజేస్తామన్నారు. మర్పల్లి మండల అభివృద్ధికి సంవత్సంర కాలంలో వివిధ అభివృద్ధి పనులకు గాను 104 కోట్లా రూపాయలను మంజూరు చేశామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 గృహాలను మంజూరి చెస్తె వికారాబాద్ కు మాత్రం 12000 గృహాలు మంజూరి చేశారని అందరికి గృహాలు అధిస్తామని ఆయన తెలిపారు. ఎం.ఆర్.ఓ మునిరోద్దిన్,ఎంపిడీఓ రాజమల్ల య్య, కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు సురేస్ యాదవ్,నాయకులు శంకరయ్య గౌడ్, నర్సింలు,సీనియర్ నాయకులు గొల్ల రాము యాదవ్,బ్లాక్ టూ అధ్యక్షులు కృష్ణారెడ్డి,రామేశ్వర్,ఖలీమొద్దిన్ మహిళ అధ్యక్షురాలు లక్ష్మి,శేఖర్ యాదవ్,రాజన్న మార్కెట్ కమిటి చైర్మన్ మహెందర్ రెడ్డి ఉపాధ్యక్షులు మల్లేష్ పలువురు నాయకులు పాల్గోన్నారు.

## మంత్రి సీతక్కకు అడుగడుగునా జననీరాజనం

**మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతించిన మాజీ ఎంపీపీ ప్రియాంక**



**నందిగామ జనవరి 4 ప్రభాతవార్త** షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో.. పలు అభివృద్ధి సంక్షేమ పనుల శంకుస్థాపన కోసం వచ్చిన పోరాటాల పులిబిడ్డ,ఆదివాసి, గిరిజన, బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన పంచాయతీరాజ్ ,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు నందిగామ మండలం చంద్రాయన్ గూడ వద్ద మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ నేతృత్వంలో మహిళలు ఘన స్వాగతం పలికారు. చంద్రాంగూడకు మంత్రి చేరుకోగానే మాజీ ఎంపీపీ ప్రియాంక, కొమ్ము పద్మ లు పుష్పగుచ్చం ఇచ్చి సాదర పూర్వక ఆహ్వానం పలికారు. అప్పరెడ్డి గూడ, వీర్లపల్లి, వెంకమ్మగూడ, చేగూరు గ్రామాలలో దారి పొడుగునా మహిళలు హారతులిచ్చి జన నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, జిల్లెల్ల రామ్ రెడ్డి, నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, డైరెక్టర్ నరసింహులు, సుధాకర్ రెడ్డి, మంకాల శ్రీశైలం, సీతారాం, అన్వర్ పాషా, వీరేందర్ గౌడ్, కావలి కృష్ణ, ఎం అంజన్ గౌడ్, జట్ట శ్రీశైలం, సాములయ్య, రాయికల్ శ్రీనివాస్, సుక్య నాయక్, పిట్టల రాములు, ఏకుల అంజయ్య, బొమ్మగల్ల నరసింహులు,కేశమోని రామచంద్రి, గుండాల వేణుగోపాల్, విగ్నేష్ రెడ్డి, జింకల జంగయ్య, నవపేట్ రవీందర్ గౌడ్, ఎర్రగారి రమేష్, రాజ శేఖర్, రాజు, కె.పాండు, జి.నవీన్ గౌడ్, దర్శన్,టీ.జంగయ్య తదితరులు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు. ఫోటో రైట్ అప్: నందిగామలో చంద్రాయన్ గూడ వద్ద మంత్రి సీతక్కకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతిస్తున్న మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్.

# ప్రజ్ఞా పేరుతో జాతీయ సదస్సు



అవంతి విద్యాసంస్థ సదస్సులో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణరెడ్డి, చిత్రంలో అవంతి శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త**

కాచిగూడ, జనవరి 4: తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలను కల్పించడానికి సన్నహాలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టరెడ్డి అన్నారు. బర్కతపుర ఆవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ప్రజ్ఞా 2025 పేరుతో జాతీయ సదస్సును శనివారం కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం ఆంజయ్య హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా ప్రొఫెసర్ ఎం.రామ్మోహన్రావు, ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసమూర్తి, బీకే వసంతలక్ష్మీ, అనుపమ రాజన్, అవంతి కళాశాలల వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టరెడ్డి హజరై మాట్లాడుతూ రానున్న రోజులు భారతదేశం యువతదేనని, విద్యార్థులకు విద్యావకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధికి తోడ్పాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని సాధించడానికి ఆహర్నిశలు కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవంతి కళాశాలల అధ్యక్షురాలు ఎం.జ్ఞానేశ్వరి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ఎండీ శ్రవణ్కుమార్, ఉపాధ్యక్షుడు నందీశ్, హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద, ధనంజయ్సింగ్, విద్యాసాగర్, ముద్రిక ఖందేల్వేల్, ప్రిన్సిపాల్ అప్పారావు, సెక్రటరీ సాయిరాం, తదితరులు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత



డ్రైనేజి పనులను ప్రారంభిస్తున్న నార్సింగి చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

**నార్సింగి, జనవరి 4 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని మంచిరేవుల శివపురి కాలనీలో రూ.15.లక్షలతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. కుల,మత,పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనులు చేస్తున్నామని వివరించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని తెలిపారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రజలకు మేలు చేసేలా అహర్నిషలు కష్టపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పతకాలను నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులందరికి అందేలా నావంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గత పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను వెలికి తీసి, లోటు బడ్జెట్‌ను పూడ్చుకుంటూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునరెడ్డి, రాంచందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ సీట్ల భర్తీకి 6న స్పాట్ కౌన్సిలింగ్

**అత్తాపూర్ జనవరి4,ప్రభాతవార్త :** వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ(ఫిషరీస్) డిగ్రీ కోర్సుల్లో ఖాళీ సీట్ల భర్తీ కి ఈ నెల 6 న స్పాట్ కౌన్సిలింగ్వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ(ఫిషరీస్) డిగ్రీ కోర్సుల్లో జనరల్ మరియు ప్రత్యేక కోటా లో ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 6 వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డి. శివాజి తెలిపారు .జనరల్ కోటా లోని సీట్ల భర్తీ కోసం జనవరి 6 వ తేదీ ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని ఆడిటోరియం లో ఈ కౌన్సిలింగ్ జరగనుంది. అదే విధంగా ప్రత్యేక కోటా లోని సీట్ల భర్తీ కోసం అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆడిటోరియం లోనే కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ శివాజి వివరించారు. ఎప్ సెట్ 2024 లో ర్యాంకు లు పొంది,ఇది వరకే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ ఈ కౌన్సిలింగ్ కి హాజరు కావొచ్చు. వివిధ కోర్సుల్లోని ఖాళీలు, ఫీజులు తదితర పూర్తి వివరాల కోసం విశ్వ విద్యాలయం వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.పిజెటిఎస్ఎయు, ఈడియు.ఎన్‌లో చూడవచ్చని రిజిస్ట్రార్ శివాజి సూచించారు.

## వ్యక్తిని బెదిరించి డబ్బులు వసూల్

### -డేటింగ్ యాప్‌లో పరిచయం

**అత్తాపూర్ జనవరి4,ప్రభాతవార్త :**

డేటింగ్ యాప్ ద్వారా పరిచయమైన వ్యక్తి నుండి డబ్బులు వసూల్ చేసిన సంఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని చేటుచేసుకుంది.ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి వివరాల ప్రకారం....కిషన్ బాగ్ ప్రాంతానికి చెందిన సోహెబ్ కాన్,మోహ్మద్ సోహెల్‌లు డెంటింగ్ యాప్ ద్వారా ఓ వ్యక్తిని పరిచయం చేసుకొని కొన్ని రోజులు చాటింగ్ చేశారు.ఈ క్రమంలో శుక్రవారం బాధితుడిని ఆర్య మహల్‌లోని నిర్మానుష్య ప్రదేశానికి పిలిపించుకుని అతనిని డబ్బులు డిమాండ్ చేస్తూ, కొట్టిచంపుతామని బెదిరించి 47 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా వేయించుకొని పరారు అయ్యారు.దింతో బాధితుడు అత్తాపూర్ పోలీసులు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను 24 గంటలనే అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 31 వేల రూపాయలు,బైక్,రెండు మొబైల్ ఫోన్ల స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

## నూతన సీవరేజి పైప్ లైన్ పనుల పూర్తికి చర్యలు

### -కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్,బాలాజీ రాంసుఖ్ స్వీట్ హౌస్ సమీపంలో,ఇటీవల మొదలైన నూతన సివరేజి పైప్ లైన్ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పైప్‌లైన్ పనులను త్వరగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా అందుబాటులోకి తేవాలని అధికారులకు, పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్,సిబ్బందికి సూచించారు. వీటితో పాటు డివిజన్ లో పలు చోట్ల కొనసాగుతున్న పైప్‌లైన్ పనులను సైతం త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటం తెలిపా రు.

### కస్టమర్లకు సులభంగా అందించడమే లక్ష్యం

పెర్ఫార్మెన్స్ ఆధారిత, స్టైలిష్ యాక్టివ్ వేర్ లో అగ్రగామిగా ఉన్న టెక్నోస్పోర్ట్, టోలిచౌకిలో తన తాజా ఎక్స్ క్లూజివ్ స్టోర్ ను విజయవంతంగా ప్రారంభించింది. దీని ద్వారా వైబ్రెంట్, డైన మిక్ తెలంగాణ మార్కెట్లోకి సగర్వంగా అడుగుపెట్టింది. ఈ కొత్త స్టోర్ టెక్నోస్పోర్ట్ పయనంలో ఒక కీలకమైన మైలురాయని ఇది వైవిధ్యమైన కస్టమర్లకు సులభంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# కురుమలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 4,ప్రభాతవార్త:**

తెలుగు రాష్ట్రాల్లోని కురుమలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ పదవులు కేటాయించాలని అందులోనూ నామినేటెడ్ పదవులకు అవకాశం కల్పించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలో ఏపీ కురుమ సంఘం ఆధ్యక్షులు జబ్బల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 23న మదనపల్లి లో జరిగే కురుమల రాష్ట్ర మహా సభ పోస్టర్‌ను జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బి.సి.లకు విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టడానికి, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా అన్ని రాష్ట్రాలలో ఫీజు రియంబర్స్మెంట్ స్కీం, ప్రతి ఒక్కరికి స్కాలర్ షిప్ , హాస్టల్స్, గురుకులాల మంజూరు, బీసీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయడం లాంటి స్కీములు దేశమంతట అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని అందుకు



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, జబ్బల శ్రీనివాస్, నీలం వెంకటేష్ తదితరులు

రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టు"ను తీసుకరావాలన్నారు. అలాగే స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లు 20 నుంచి 40 శాతంకు పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలం వెంకటేష్, అనంతయ్య, వేముల రామకృష్ణ, నికిల్, రవి, నరేష్, అశీష్, బాలయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్‌ను కలిసిన బిఎంఎస్ డ్రైవర్ల సంఘం ప్రతినిధులు

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** కేంద్ర జాతీయ కార్మిక సంఘం అయిన భారతీయ మజ్దూర్ సంఘ్ కు అనుబంధంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రవిశంకర్ అల్లూరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కిమ్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, శ్రీనివాస్, చల్ల ప్రదీప్ తదితరులు శనివారం ట్రా ఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్‌ను కలిశారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ వద్ద అంబులెన్స్ పార్కింగ్ అధిక చాలన్ విధించడం సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో కమిషనర్ స్పందిస్తూ రోగులకు అందుబాటులో అంబులెన్స్ లు ఉండే విధంగా అలాగే ట్రాఫిక్ కి అంతరాయం కలగాకుండా తగిన నిర్ణయం తీసుకొంటామని హామీ ఇచ్చారు. గత మూడు నెలలుగా బేగంపేట ట్రాఫిక్ సిఐ పార్కింగ్ లో ఉన్న అంబులెన్స్‌లకు ఫోటోలు తీసి వేల రూపాయల చాలాన్ విధించడం అంబులెన్స్ లు సీజ్ చేసి పోలీసు స్టేషన్ లో పెట్టడం జరుగుచున్నదని, ఇదే విషయంపై అడుగగా అంబులెన్స్‌లు పెట్టవద్దని ప్రైవేట్ కార్లు పెట్టుకుంటారని అంటున్నారని, సిఐ ప్రోత్సాహంతో వైద్యులు, ప్రైవేట్ కార్లు పార్కింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. హాస్పిటల్ కు వచ్చే రోగుల



నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్‌ను కలిసిన బిఎంఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రవిశంకర్ అల్లూరి

కు అందుబాటులో అంబులెన్స్ లు ఉంచి వారికి ఇబ్బంది కలుగకుండా ధరలు కూడా రోగులకు ఇబ్బంది కలుగకుండా వారికి తగ్గట్టుగా సేవ నివృత్తి తో పని చేస్తున్నామని వివరించారు. అంబులెన్స్‌ల డ్రైవర్లుగా కొన్ని వందల కుటుంబాలు ఆధారపడ్డాయని, కిమ్స్ ఎదురుగా ట్రాఫిక్ కు కూడా ఇబ్బంది కలిగించడం లేదుని, కావున తమ ఇబ్బందులను రోగుల కు ఎమర్జన్సీ కింద అవసరంకు ఉపయోగపడు అంబులెన్స్ పార్కింగ్ ను సుగమం చేసి న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా రోగులకు అందుబాటులో ఉంచిన అంబులెన్స్ లకు విధించిన వేల రూపాయల చలాన్ ను రద్దు చేయాలని కోరారు.

## దర్శకుడు రచయితలకు కత్తిమీదసాము సినీ టీవీరంగాలు : పార్థసారథి

**రవీంద్రభారతి, జనవరి 4 ప్రభాతవార్త :** ప్రస్తుత ఆధునిక పరిస్థితులు, పోటీ సమాజంలో సినీ టీవిరంగాల్లో దర్శకుడుగా, రచయితగా ఎదగడం ఎంతో కష్టసాధ్యం.. కత్తిమీద సామువంటిదని ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటేనే గానీ ముందుకుసాగలేమని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎన్నికల ప్రధానాధికారి సి.పార్థసారథి అన్నారు. ముఖ్యంగా సర్వసాధారణ అంశాలు ఏమాత్రం పనికిరావని, అన్ని విషయాల్లో సృజనాత్మకత చాలా అవసరమని, ఎంతో ఓర్పు నేర్పు, నిరంతరసాధన, జ్ఞానాన్ని పెంచుకోవడం, పుస్తక పఠనం, అంకితభావంతో పనిచేయాల్సి ఉంటుందని, అన్నింటికంటే మరీముఖ్యం ఓపిక, ఒదిగివుండే లక్షణాలు చాలా అవసరమని స్పష్టం చేశారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకుసాగాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం, భారత్ కల్చరల్ అకాడమీ, ఓంసాయి తేజ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శని ఆదివారాలు రెండురోజులపాటు జరుగుతున్న సినీ, టీవి దర్శకులు, రచయితల శిక్షణా శిబిరం ప్రారంభసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి.పార్థసారథి విశిష్ట అతిథులు



శిక్షణా శిబిరంలో ప్రసంగించిన పార్థసారథి, మామిడిహరికృష్ణ, నాగబాల తదితర అతిథులు

డా. మామిడి హరికృష్ణ, నరేందర్‌రెడ్డి, చిత్తరంజన్‌దాస్, స్వప్న మనాస్ దండనాయక్, శ్రీనివాసరాజు, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్, భాస్కర్‌శాస్త్రి, ప్రేమ్ కమల్ సురేందర్‌ల తోపాటు ఈ శిక్షణా శిబిరంలో ఫ్యాకల్టీలు నాగబాల సురేష్ కుమార్, శ్రీశైలమూర్తి, డిఒపి.మీర్, ప్రేమ్‌రాజు, భానుకిరణ్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం జరిగిన ఈ శిక్షణా శిబిరంలో వందమంది ఔత్సాహికులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**చార్మినార్,జనవరి 4 ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ కార్యాలయంలో శనివారం జాయింట్ జోనల్ కమిషనర్ శైలజతో బహదూర్‌పుర,చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీల ఇంఛార్జీలు పులిపాటి రాజేష్ కుమార్, మహ్మద్ ముజీబుల్లా షరీఫ్,బోయ నగేష్,,కె.రవిరాజ్‌లు సమావేశమయ్యారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం ధరఖాస్తులు పెట్టుకున్న ప్రజలు నుంచి ఎంక్వైరీ చేస్తున్న సిబ్బంది ప్రతీ ధరఖాస్తుదారుడు నుంచి మూడు వందల నుంచి మూడు వేల రూపాయలు వరకు డిమాండ్ చేసి వసూళ్లు చేస్తున్నారని,ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు చార్మినార్ జోనల్ జాయింట్ కమిషనర్ శైలజను కోరారు.ఇందిరమ్మ ఇండ్లు ఎంక్వైరీ పేరుతో డబ్బులు తీసుకుంటున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసువాకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని,ఎంక్వైరీ సాఫీగా జరుపుతామని జాయింట్ కమిషనర్ శైలజ తెలిపారని వారు తెలిపారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు



జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జాయింట్ జోనల్ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

పులిపాటి రాజేష్ కుమార్,మహ్మద్ ముజీబుల్లా షరీఫ్,బోయ నగేష్,కె.రవిరాజ్‌లు మాట్లాడుతూ అర్హులైనప్రతీ లబ్దిదారుడుకి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని,ఈ విషయంలో ఎవరైనా డబ్బులు అడిగితే ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదుచేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట,సంతోష్ నగర్ డిఎంసిలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నేత ప్రొ.కేశవరావు జాదవ్ సతీమణి ఇందిర మృతి

**తార్నాక, జనవరి 4 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ నేత ప్రొ.కేశవరావు జాదవ్ సతీమణి ఇందిర హైదరాబాద్ డీడీ కాలనీలో శనివారం మృతి చెందారు. ఆమె మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పలువురు తెలంగాణ ఉద్యమ నాయకు లు, ప్రజాప్రతినిధులు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి సంతాపం......**

నిస్వార్థ ఉద్యమకారుడు, తెలంగాణ వైతాళికుడు దివంగత ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ సతీమణి ఇందిర మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరులో, హక్కుల ఉద్యమాల్లో జాదవ్ సారుకు అన్ని రకాలుగా తోడుగా నడిచిన ఇందిరమ్మ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు.2018లో జాదవ్ సారును ఇప్పుడు వారి సతీమణి ఇందిర ను కోల్పోవడం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. జాదవ్ సార్‌ఇందిరమ్మ గార్ల ముగ్గురు కుమార్తెలు, వారి కుటుంబీకులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



పాతబస్తీ మైదాన్ ఖాన్ చౌక్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగనున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ దక్షిణ మండలం డిసిపి స్నేహా మెహ్రాకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ప్రధాన అర్చకులు శృంగారం రమణా చార్యులు,ప్యారసాని వెంకటేష్

## అనురాగ్ హాస్టల్‌లో క్యాబ్ డ్రైవర్ దారుణహత్య..!

**ఉప్పల్, జనవరి 4 ప్రభాతవార్త :** నగర శివారులోని మేడిపల్లి పిఎస్ పరిధిలోని పీర్జాదిగూడలోని ఒక హాస్టల్‌లో క్యాబ్ డ్రైవర్ దారుణహత్యకు గుర్యైయ్యాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి పిఎస్ పరిధిలోని పీర్జాదిగూడ మల్లికార్జున నగర్ కాలనీలోని అనురాగ్ రెడ్డి వర్కింగ్ బాయ్స్ హాస్టల్‌లో జనగామ జిల్లా, లింగాల గణపురం మండలం, బండ్ల గూడెం గ్రామానికి చెందిన అనిరెడ్డి మహేందర్‌రెడ్డి (36) క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ హాస్టల్ లో ఉంటున్నాడు. అయితే శుక్రవారం రాత్రి హాస్టల్‌లో మహేందర్‌రెడ్డిని వంటకు ఉపయోగించే వంటకు ఉపయోగించే కత్తులు, గంటెలు, ఇతర సామాగ్రితో బలంగా కొట్టి హత్య చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. వంట కత్తితో పలు చోట్ల పొడిచినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని చూడగా అప్పటికే నిందితులు మృతి చెందినట్లు తెలిపారు.

**వివాహేతర సంబంధమే కారణమా..?**

కాగా క్యాబ్ డ్రైవర్ మహేందర్‌రెడ్డి హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ హాస్టల్‌లో ఉండే ఒక మహిళతో అతను సన్నిహితంగా ఉండేవాడని, అది వివాహేతర సంబంధానికి దారి తీసి ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. అయితే అతను హాస్టల్ లో ఉండకుండా మరో చోట ఉంటూ అప్పుడప్పుడు వచ్చి వెళ్లే వాడని, శుక్రవారం రాత్రి మద్యం సేవించి హాస్టల్‌కు వచ్చి గొడవ పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హాస్టల్‌లో ఉండే కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 'ఉచ్ఛల జలధిరంగా' కవితా సంకలనంపై నిరసన

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** లేఖిని రచయిత్రులు కొందరు కలిసి 'ఉచ్ఛల జలధిరంగా' కవితా సంకలనంపై నిరసన ప్రకటించే కార్యక్రమం శనివారం నిర్వాహకురాలు అత్తలూరి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో చెంగల్వల కామేశ్వరి, సుమతి, రమా శాండిల్య, బి శీ. లక్ష్మి,సర్వమంగళ గౌరీ, శామీర్ జానకి తదితరులు పాల్గొన్నారు. కొందరు హిందూ వ్యతిరేక కవులు అందరూ కలిసి రాసిన కొన్ని కవితలతో ఒక సంకలనం తీసుకువచ్చి, దానికి భారతదేశ పవిత్ర జాతీయ గేయం లోని కొన్ని పంక్తులు తీసుకుని శీర్షికగా ఉపయోగించుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ అంశంపైన సామాజిక మాధ్యమాల్లో మూడు రోజులుగా తీవ్రమైన నిరసన వ్యక్తం అవుతోంది. ఎందరూ దేశాభిమానులు జాతీయ గేయాన్ని కించపరిచే విధంగా ఉచ్ఛల జలధిరంగా అని శీర్షిక పెట్టడాన్ని తీవ్రంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ రాసిన ఆ గేయం భారతీయులు వేదమంత్రంలా పాడుకోడం దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇదే కవుల వర్గంలో కొందరు ఇంతకు ముందు 'అశుద్ధ భారత్' అనే శీర్షికతో ఒక పుస్తకం తేవడం జరిగింది. వారిలో కలుగుతున్న అనేక మానసిక వికారాలకు హిందూ దేవుళ్ళను ఎగతాళి చేయడం, ఏ దేశంలో బతుకుతున్నారో ఆ దేశాన్ని అవమానించడం, పైగా ఇలాంటి వాళ్లకి గౌరవనీయ సంస్థ సాహిత్య అకాడమీ పురస్కారాలు ఇచ్చి గౌరవించడం జరుగుతోంది. సాహిత్య అకాడమి పురస్కారం ఒకప్పుడు గొప్ప కవులు, రచయితలూ అందుకున్నారు.

కానీ గత 15 ఏళ్లగా అస్మదీయులకి పంచడం జరుగుతోంది అని, 60 పేజీల పుస్తకంకి కూడా సాహిత్య అకాడమీ ఇచ్చారని, హిందూ మతాన్ని, భారత దేశాన్ని, మన పురాణాలాను, ఇతిహాసాలను విమర్శించే వాళ్లకి ఇలాంటి పురస్కారాలు ఇవ్వవచ్చారని రచయిత్రులు ప్రశ్నిం చారు. వెంటనే ఇలాంటి పుస్తకాలను బాన్ చేసి, పురస్కా రాలు వెనక్కి తీసుకోవాలని లేఖిని రచయిత్రులు కోరారు.

## ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** కమ్మ కమ్యూనిటీకి చెందిన యువతులకు ఉచిత సివిల్‌సర్వీసెస్, గ్రూప్ 1 కోచింగ్ కమ్మ జన సేవాసమితి డాక్టర్ లక్ష్మయ్య ఐఎఎస్ స్టడీ సర్కిల్, న్యూఢిల్లీ సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, చెన్నై ప్రాంతాల కమ్మ కమ్యూనిటీకి చెందిన యువతులకు ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు ఛైర్మన్ డా. లక్ష్మయ్య శనివారం తెలిపారు. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 28 మంది అభ్యర్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంత్రి సత్యకుమార్ యాదవ్ ద్వారా స్పాన్సర్ చేసినట్లు తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన 19 మంది అభ్యర్థుల కోసం ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి ఆనంద్ ద్వారా స్పాన్సర్ చే యబడ్డారన్నారు. ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్ ఎంపికైన అభ్యర్థులకు ఒక సంవత్స రం ఉచిత కోచింగ్ (ఆఫ్లైన్) మరియు తదుపరి రెండు సంవత్సరాలు ఆన్లైన్ కోచింగ్, ఉచిత వసతి, భోజనం. ఉచిత లైబ్రరీ యాక్సెస్, పుస్తకాలు ట్యాబ్ లు, ఉచిత టెస్ట్ సిరీస్ సౌకర్యాలు అందించబడతాయన్నారు. ఈ ప్రోగ్రామ్ కోసం అగ్రగామి 50 నుండి 100 మంది విద్యార్థులను ఎంపిక చేయడానికి ఒక ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. జనవరి 5న సాయంత్రం 4:00 నుంచి 5:00 వరకు గుంటూరు జేకేసీ కాలేజ్, డాక్టర్ లక్ష్మయ్య ఐఎఎస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్, వినుకొండలలో జరుగుతాయని పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీలత శోభన్‌రెడ్డి



సీఎంకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు

**తార్నాక, జనవరి 4 ప్రభాతవార్త :** సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మరియు టీటీయు సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగాకలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన రామారావుగౌడ్



టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డా.వట్టికూటి రామారావుగౌడ్

**తార్నాక, జనవరి 4 ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన వారిలలో ఎఐసిసి జనరల్ సెక్రటరీ బికె హరిప్రసాద్, సత్యం గౌడ్, డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ తధితరులు ఉన్నారు.

## కార్మికులపై అధికారుల వేధింపులు అరికట్టాలి

### - సిఐటియు జిల్లా నాయకులు చంద్రశేఖర్



ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు జిల్లా నాయకులు, కార్మికులు

**నిజాంపేట్, జనవరి 4, ప్రభాతవార్త**

కార్మికులపై అధికారుల వేధింపులు అరికట్టాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఎండి సాబీర్ అలీ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ ఉపాధ్యక్షులు పి. పెంటయ్య మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు నెల మొదటి తేదీ ఇస్తామని అనేక సార్లు వాగ్దానం చేసిన అమలు కావడం లేదు అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని, కార్మికుల యొక్క పని ప్రాధాన్యత స్వభావాన్ని బట్టి వేతనాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు వెంకన్న ,పి.స్వామి, సత్యనారాయణ చెన్నయ్య మనీ వెంకటమ్మ బుజ్జి పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : లింగాని ప్రసన్న

**అడ్డగుట్ట,జనవరి 4 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ సూచించారు. అడ్డగుట్ట డి -సెక్షన్ లో కొనసాగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను శనివారం అమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం విద్యా సాగర్, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్య గౌడ్, రామప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు

### అంబులెన్స్ సమస్యలు పరిష్కరించాలి : రవిశంకర్ అల్లూరి

**ముషీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** కిమ్స్ హాస్పటల్ వద్ద గత 14 సంవత్సరాలుగా ఐదు అంబులెన్స్‌లు పెట్టుకుని రోగులకు సేవలు అందిస్తున్న అంబులెన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని బీఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవి శంకర్ అల్లూరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ అంబులెన్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ డీసీపీ విశ్వప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ 2023లో స్థానిక సీఐ కిమ్స్ హాస్పటల్ వద్ద పార్క్ చేసి ఉండే అంబులెన్స్ ఫొటోలు తీసి చలానాలు విధించారని, అప్పటి ట్రాఫిక్ డీసీపీకి విన్నవించగా అంబులెన్స్‌కు పార్కింగ్ సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుతం గత మూడు నెలలుగా మళ్లీ స్థానిక సీఐ చలానాలు వేస్తూ, అంబులెన్స్‌లు సీజ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తున్న అంబులెన్స్ డ్రైవర్లు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించటం లేదని తెలిపారు. దీనిపై డీసీపీ స్పందించి, అంబులెన్స్ పై విధించిన చలానాలు రద్దు చేసి, అంబులెన్స్‌లకు పార్కింగ్ సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, కార్యదర్శి ఏ.సంతోష్, కార్యాధ్యక్షులు బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్‌ను కలిసిన జగదీశ్వర్‌గౌడ్



స్పీకర్‌ను సత్కరిస్తున్న జగదీశ్వర్‌గౌడ్, పార్టీ నాయకులు

**శేరిలింగంపల్లి, జనవరి 4 ప్రభాతవార్త**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను,టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌లను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి వారికి పుష్పగుచ్ఛాలను అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు కృషిచేస్తామని జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నేతలను కలిసిన వారిలో శేరిలింగంపల్లి నియోజక వర్గకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై కొరఢా



పాపిరెడ్డినగర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

**శేరిలింగంపల్లి, జనవరి 4 ప్రభాతవార్త**

రహదారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే విధంగా.. పాదచారులకు అసౌకర్యవంతంగా ఉండే ఫుట్‌పాత్ ఆక్రమణలపై శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ కొరఢా ఝుళిపించింది. కీలకమైన రోడ్లలపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి డివిజన్‌పరిధిలోని పాపిరెడ్డినగర్,సందయ్యనగర్, రాజీవ్ గృహకల్పలలోని ఫుట్‌పాత్‌లపై అక్రమంగా నిర్మించిన నిర్మానాలను అధికారులు కూల్చివేశారు.ట్రాఫిక్‌కు,ప్రజలకు ఇబ్బందులు కలిస్తే సహించబోమని టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు. ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ,టీపీఎస్ రవీందర్, జీషాన్‌లు తెలిపారు.

## సెక్యులరిజాన్ని తొలగించలేరు

### -సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ పీటికలోనే రాసుకున్న సెక్యులరీజాన్ని తొలగించాలనుకోవడం సరైంది కాదని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం-సెక్యులరీజం-ప్రస్తుతం పరిస్థితి' అంశంపై సెమినార్ ఆలిండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పార్థసారథి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి సెక్యులరీజాన్ని కాపాడాలని అనానవరు. సెక్యులరీజాన్ని రాజ్యాంగం నుంచి తీసివేయడానికి పూనుకోవడం విభజించినవారమౌతామని, ఫలితంగా బెనిఫిట్ అయ్యేది పెద్ద దేశాలకు అవకాశం ఇచ్చినవారమౌతామన్నారు. దేశంలో ఉన్న 140 కోట్ల మంది ఐక్యతను కాపాడటానికి సెక్యులరీజాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరం కూడా ఉందని, ఈ అంశాన్ని మతపరంగా చూడడం కరెక్ట్ కాదని, అందుకని ఈ మతాన్ని తీసుకువస్తుందని, కాని విభజనకు దారితీయవద్దన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులను ఎవరూ కూడా మరువద్దని, ఆ రాజ్యాంగ వల్ల లభించిన ఫలితాలను మరిచిపోకూడదన్నారు. గత తరాలను, నాయకత్వాన్ని నిందవేయడం మంచి సంప్రదాయం కాదని, మరీ ముఖ్యంగా రాజ్యాంగాన్ని తయారు చేయడంలో వారి కృషిని మరిచిపోకూడదన్నారు. కార్యక్రమంలో వక్తలగా రాజకీయ విశ్లేషకుడు, పూర్వ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలీజం విభాగం విశ్రాంత ప్రొఫెసర్ పద్మజా షా తదితరులు పాల్గొన్నారు.



వంతెన రోడ్డును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, చైర్మన్ కొండల్‌రెడ్డి

## మూసీ వంతెన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారం మూసీ నదిపై గల వంతెన రోడ్డును శనివారం మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు పరిశీలించారు. మార్నింగ్‌వాకింగ్‌లో భాగంగా ప్రతాప సింగారంలో చైర్మన్ మాజీ ఎమ్మెల్యేతో కలిసి పర్యటించారు. వంతెనపై గుంతలు పడిన రోడ్డుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని చైర్మన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఏఈ మహీపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట, జనవరి04, ప్రభాతవార్త:** కేశంపేట మండల కేంద్రంలో శనివారం పిట్టల అంజయ్యగారు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి గారు రూ.5 వేలు, సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్ గారు రూ. 5 వేలు, తలసాని పవన్ రెడ్డి రూ.3 వేలు మృతుని కుటుంబం భ్యులకు అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, మాజీ ఉప సర్పంచులు గంజాయి దశరత్, పిట్టల బలరాజ్, గ్రామస్తులు సుమన్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కుక్కల యాదయ్య, శేఖర్ రెడ్డి, జులపల్లి వెంకటయ్య, లిక్కి శివ, ఆంజనేయులు,శేఖర్, పిట్టల ఆంజనేయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత... మనందరి బాధ్యత : ఎస్ఐ

**షాద్ నగర్ రూరల్, జనవరి 5, (ప్రభాతవార్త ):** జాతీయ రోడ్డు భద్రత వమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం షాద్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతపై, నిత్యం జరుగుతున్న యాక్సిడెంట్‌లపై ఉద్యోగస్తులకు పలు సూచనలు సలహాలు అందజే శారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, అష్టది ఇంజనీరు నాగులు, ఎస్ డి ఐ అర్జున్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ హరిశ్చంద్రకు సంఘంలో మంచిగుర్తింపు


**మాజీ ఎంపిపి మల్లేశం**



బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారి హరిశ్చంద్రను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

**పూడూరు, జనవరి 4, ప్రభారవార్త ;** నిబద్ధతతో పనిచేసిన ఎంఇఓ హరిశ్చంద్రకు సంఘంలో మంచిగుర్తింపు ఉంటుందని మాజీ ఎంపిపి పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు.గత కొన్నేళ్లుగా పూడూరు మండల విద్యాధికారిగా సేవలు అందించి హైద్రాబాద్‌లోని బాలానగర్ మండలానికి బదిలీపై వెళ్లిన హరిశ్చంద్రకు శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో పలు ఉపాధ్యాయ సంఘాలు,ప్రజాప్రతినిధుల అద్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించి,శాలవా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ విధి నిర్వాహణలో భాగంగా ఉద్యోగులకు బదిలీలు సహజమేనని వివరించారు. అనంతరం బదిలీపై వెళ్లిన పూర్వ మండల విద్యాధికారి హరిశ్చంద్ర మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధుల అందరి సహాకారంతో పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యతగల్ల విద్యను అందించడం సాధ్యమైందన్నారు.విధి నిర్వాహణలో భాగంగా ఉపాధ్యాయులతో పాటు,కార్యాలయ సిబ్బందిని ఎప్పుడైనా కసురుకున్న సందర్భాలు ఉంటే మనస్సులో పెట్టుకోకూడదని తెలిపారు.గతకొన్ని సంవత్సరాలుగా పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,ఎంపిడిఓ పాండు,మండల విద్యాధికారి సాయిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు రత్న,ఎపిఎం బందయ్య, పిఆర్‌టియు మండల శాఖ గౌరవ అధ్యక్షులు ఆర్ఎం ప్రసాద్,అధ్యక్షులు శివకుమార్,జిఎస్ ప్రవీణ్‌కుమార్,ఉపాధ్యాయులు అంజిలయ్య, మహేందర్‌రెడ్డి,రత్నం,రాంప్రసాద్,మధు,నాగేష్,శ్రీను,ఖాజామొయినోద్దీన్,రాజు,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్,వివిధ పార్టీల నాయకులు పి నర్సింహ్మారెడ్డి,అదీల్,తాజుద్దీన్,అజీం పటేల్,ఎంఆర్సీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 04,(ప్రభాతవార్త):** ఉపాధి నర్సరీలలో తప్పని సరిగా ప్రభుత్వ నిబందనలు పాటించాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో ఉపాధి హామీ నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో మట్టి ప్యాకెట్లు నింపి మొక్కలు పెంచే పనులు చేపట్టాలని ఆన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నర్సింహులు, పంచాయితీ కార్యదర్శులు వివేకవర్ధన్, సుధాకర్, టెక్నికల్ అసిస్టేంట్ దేవోజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 04,(ప్రభాతవార్త):** విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాదిస్తారని ఎంఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ట్యాలేంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భరత్‌తేజ మొదటి స్థానం సాదించగ నవీన్‌గౌడ్ రెండవ బహుమతి సాదించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, మంజుల, కాళ్యాణి, సంగీత, తదితరులు పాల్గొన్నారు.



పురపాలిక సంఘం కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న కార్మికులు

## ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

**ఆమనగల్లు, జనవరి04, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చాలని ఆమనగల్లు మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడుస్తున్న నేటికి కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీ నోచుకోలేదని వారు విమర్శించారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ కార్మికులు న్యాయమైన డిమాండ్‌లు అమలు చేయాలని కోరుతూ శనివారం 48 గంటల దీక్ష చేపట్టారు. దీక్షకు సీఐటీయూ మద్దతుగా నిలిచింది. ఆమనగల్లు ఏరియా కన్వీనర్ జి.పెంటయ్య శిబిరాన్ని సందర్శించి దీక్ష చేపట్టిన కార్మికులకు పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చి ఏడాది కాలం దాటినా కార్మికులకు ఇచ్చిన ఏఒక్క హామీని రేవంత్‌రెడ్డి సర్కారు నెరవేర్చలేదని అన్నారు. సీఐటీయూ ఈనెల 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు యాదయ్య తెలిపారు. దీక్షలో కార్మికులు ఒగ్గరవి, చిట్టిబాబు, సుధాకర్, చిన్న పట్టాభీ, నరసింహ్మా, హంసమ్మ, కె. యాదమ్మ, జయమ్మ, లక్ష్మమ్మ, సుగుణమ్మ, బాలమణి, యాదమ్మ, విజయ్ ఉన్నారు.

## ఆమనగల్లుపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ పార్టీ నేత శ్రీకాంత్‌సింగ్

**ఆమనగల్లు, జనవరి02, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదని బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్ ఆరోపించారు. పదేళ్ళు బీఆర్ఎస్ ప్రభుత్వం, 5ఏళ్ళు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండి కూడా ఆమనగల్లు అభివృద్ధికి ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ఎదుట బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ధర్నా చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలో శ్రీకాంత్‌సింగ్ బీజేపీ, బీజేవైఎం నాయకులతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ ఎదుట బీఆర్ఎస్ ధర్నా చేసే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఘాటుగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంలో బీజేపీ నాయకుడు ఆచారి ఆమనగల్లు అభివృద్ధికి నిధులు రాబట్టిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తెరుగాలని సూచిం చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ముందు ఆమనగల్లు అభివృద్ధికి ఇచ్చిన వరాల జల్లు అమలుకు నోచుకోకపోవడంపై బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు సమాధానం చెప్పి మరోసారి ధర్నా చేయాలని ఎద్దేవా చేశారు అధికార ఎమ్మెల్యేగా పదవులు అనుభవించినా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆమనగల్లు అభివృద్ధికి ఏఒక్క శాశ్వత పనులు చేయలేకపోయారని శ్రీకాంత్‌సింగ్ ఆరోపించారు. బీజేపీ నాయకులు బైకని శ్రీశైలంయాదవ్,దుడ్డు కృష్ణయాదవ్, చెన్నకేశవులు, విజయ్‌కృష్ణ, కృష్ణనాయక్, కృష్ణయ్య, ఎర్రవోలు మహేశ్, వడ్డెరాజు, వెంకటేశ్, బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**మర్పల్లి జనవరి04, ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలోని మాడల్ స్కూల్‌లో డా॥కోటా దన్‌రాజ్ గౌడ్ ప్రముఖ సమాజీక వెత్త విద్యార్థులకు పలు అంశాలపై అవగహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులను,ఉపాధ్యా యులను సమాజాన్ని గౌరవించాలని బాల బాలికలుకు చదువుతో పాటు విధ్య రాజకీయా సమాజీక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**కేశంపేట జనవరి 4 ప్రభాతవార్త:** లేమామిడి గ్రామానికి చెందిన పిరికిరాల చెన్నయ్య వయస్సు 65 సంవత్సరాలు అనే వ్యక్తి అదృశ్యమైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది . ఈఘటన కేశంపేట మండలం కోనాయిపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.చెన్నయ్య కుమారుడు కురుమయ్య తెలిపిన వివరాల ప్రకారం చెన్నయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఉండేవాడని. ఆయనకు వైద్యం చేయించడానికి కూతురు సౌడం కృష్ణవేణి గత మూడు రోజుల క్రితం కోనాయిపల్లి గ్రామంలోని తమ సొంత ఇంటికి తీసుకువెళ్లింది. కూతురు ఇంటికి వైద్యం చేయించుకోవడానికి వెళ్లిన చెన్నయ్య శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి కనపడటం లేదని కృష్ణవేణి ద్వారా .విషయం తెలుసుకున్న కుమారుడు కురుమయ్య,బంధువులు కలిసి చుట్టుపక్కల గ్రామాలలో వెతికినా,దగ్గర బంధువులను అడిగి తెలుసుకున్నా ఆచూకీ తెలియలేదని ఇట్టి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కురుమయ్య తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలి

**శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త**

శామీర్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి పి.సీతరాములుగౌడ్‌లు కోరారు. శనివారం శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు విషయంపై కీసర ఆర్డీఓ సైదులును కలిసి వారు వినతిపత్రాలను వేరువేరుగా అందజేశారు. అయితే రెండు రోజుల క్రితం కీసర ఆర్డీఓ, శామీర్‌పేట తహసీల్దార్, స్థానిక సబ్‌రిజిస్ట్రార్ లు కలిసి శామీర్‌పేటను సందర్శించి ఇటీవల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కోసం విరాళాలతో దర్గా వద్ద నిర్మించిన భవనాన్ని వారు పరిశీలించటం జరిగిందన్నారు. అయితే శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నందున దాన్ని మండల కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తే బాగుంటుందని శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల వారికి, తూంకుంట మున్సిపాల్టీ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆర్డీఓను కలిసి కోరటం జరిగిందని వారు అన్నారు. అయితే శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కోసం దర్గ చౌరస్తా వద్ద నిర్మించిన భవనం నిర్మాణ పనులు పూర్తి జరిగినప్పటికీ, ఆ భవనానికి ప్రహరీగోడ, మరిన్ని నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉన్న సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పక్కా భవనాలను రాష్ట్ర వ్యాప్తంగ నిర్మించటానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించటంతో దీంతో సంబంధిత అధికారులు శామీర్‌పేట దర్గ చౌరస్తా వద్ద దాతల చేయూతతో నిర్మించిన భవనాన్ని వారు సందర్శించి పరిశీలించినట్లు సమాచారం.

## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

**వైద్యం కోసం ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**నర్సాపూర్‌రూరల్,జనవరి 4,ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు.నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఉప్పల మల్లేష్ హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇందుకు గాను ఆపరేషన్ నిమిత్తం రెండు లక్షల రూపాయల ..2,00000/ ఎల్వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు,అవకాశం వున్నందున పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు నిజమైన పేదలకు ఈ సహాయం ఎంతో మేలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ అశోక్ ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీ నర్సయ్య,చింతల విఠల్,బోయిని లింగం ,మండల పార్టీ అధ్యక్షులు భోగశేకర్ తదితరులు పాల్గొన్నారు



## విద్య వ్యవస్థను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**కడ్తాల్, జనవరి 4, ప్రభాత వార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల ఏర్పాటు చేసిన సమావేశంలో కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్ చర్యలు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి నియోజకవర్గానికి వివిధ ప్రైమరీ మరియు పరిషత్ పాఠశాలలకు 20రూ.కోట్లకు పైగా విడుదల చేసి స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించిందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ బలోపేతానికి ఎన్నో కోట్ల నిధులు విడుదయ్యాయాని అన్నారు. గత సర్కార్ చేపట్టలేని ఎన్నో పనులను వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ వివిధ మండలాలకు కొత్తగా వంట రూములు, తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులు మరియు రిపేర్లు ఉన్న తదితర పనులు పూర్తిచేసి విద్యార్థులకు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమె ప్రభుత్వ లక్ష్యంనీ అన్నారు. అదేవిధంగా ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఏంఈవో పోస్టుల్లో హెచ్ఎంలను నియమించిందనీ అన్నారు. ఇక పదేండ్లలో ఒక్క డీఎస్సీ మాత్రమే వేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వము చెంపపెట్టులా కేవలం పదినెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త టీచర్లను నియమించిందనీ తెలిపారు. దీని ఫలితంగా పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యాబోధన మెరుగుపడుతుందని అన్నారు. ఈ సమయంలో టీ పీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ శర్మ, డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బీఛ్యా నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్, మాజీ ఎంపిపి కమ్లి మోత్య నాయక్, నాయకులు జంగీర్ అలి, యాదగిరి రెడ్డి, లక్ష్మయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రభు మరియు తదితరులు ఉన్నారు.

## పరిగిలో పందెం పావురాల కలకలం



ఆకాశంలోకి వదిలేందుకు తీసుకువచ్చిన పావురాల దృశ్యం

**పరిగి జనవరి 4 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో ఆకాశంలో వదిలేసిన పందెం పావురాల్లు కలకలం రేపుతున్నాయి.. పరిగి లో లక్ష్మి నగర్ కాలనిలో శనివారం ఉదయం ఇద్దరు వ్యక్తులు వాహనంలో తీసుకువచ్చి ఆకాశంలోకి, పావురాలకు కాళ్లకు తాడు కట్టి గాల్లోకి ఎగరేస్తుండగా స్థానికులు అనుమానంతో వారిని ప్రశ్నించారు.పొంతన లేని సమాధానం ఇవ్వడంతో నిందితులను పోలీసులకు అప్పగించారు.వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్, సత్యసాయి జిల్లా గోరిట్లకు చెందిన మునావార్, బాబు జాని అనే ఇద్దరు వ్యక్తులు ట్రాలీ ఆటో (ఏపీ 37. టికే 2085)లో పరిగి వచ్చి, సుమారు 20 బాక్సులలో 300 పావురాలకు పైగా ఆకాశంలోకి వదిలేందుకు ప్రయత్నించారు. రెండు బాక్స్ లోని 40 పావురాలను వదిలేశాక స్థానికులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసుల చేరుకొని పావురాల కాళ్లకు ప్రత్యేకమైన కోడ్ నెంబర్లను గుర్తించారు.పోలీసుల విచారణలో పావురాలకు శిక్షణ ఇస్తున్నట్లు, పావురాల రేసింగ్ నిర్వహిస్తున్నట్లు, పావురాలు 300 కిలోమీటర్లు ప్రయాణిస్తాయని నిందితులు పోలీసులకు వివరించారు. పోలీసులు నిందితులని అరెస్టు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి కె.స్వర్ణలత,పాల్గొన్న లూయిస్ బ్రెయిలీ కమిటీ ప్రముఖులు, పలువురు అధికారులు

**శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త**

డాక్టర్ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు జిల్లా స్థాయిలో ఘనంగా జరిగాయి. శనివారం శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయ సమావేశ హాల్‌లో జిల్లా స్థాయిలో డాక్టర్ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఉత్సవాలను ఘనంగ నిర్వహించారు. దివ్యాంగుల శాఖ, లూయిస్ బ్రెయిలీ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించారు. దీనిలో జిల్లా సంక్షేమ అధికారి కె.స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, మండల విద్యా అధికారి వసంతకుమారి, పలువురు అధికారులు, కమిటీ వారు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల నిర్వాహణకు లూయిస్ బ్రెయిల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, అసోసియేట్ ప్రసిడెంట్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి బి.మురళి, కోశాధికారి జి.మహేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతకుమార్‌లు పాల్గొని కృషి చేశారు. దీనిలో పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి కె.స్వర్ణలత మాట్లాడుతూ అందుల పట్ల సమాజం ప్రధాన కర్తవ్యంగ చేయూతను అందించాలని కోరారు. పిల్లలు పాఠశాలల్లో దివ్యంగా విద్యార్థులు ఉంటే వారికి మీకు చేతనైన సహాయం చేయాలని, కాని వారిని కించపరిచేలా మాట్లాడవద్దని సూచించారు. లూయిస్ బ్రెయిలీ ఒక వ్యక్తి కాదని, ఈగ పురుషునిగా అభివర్ణిస్తూ ఆయన మార్గంలో నడవాలని భవిషత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాఇంచారు. ఈ సమావేశంలో జిల్లా డిపిఎం సురేఖ, ఎంపిడిఓ మమతాబాయి, ఎంఇఓ వసంతకుమారి, జిహెచ్ఎం వేణు, ఎస్ఐ, డాక్టర్ లూయిస్ బ్రెయిలీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, అసోసియేట్ ప్రసిడెంట్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి బి.మురళి, కోశాధికారి జి.మహేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతకుమార్‌లు పాల్గొని దన్యవాదాలు తెలియజేశారు.

## అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యూత్

**ప్రధాన కార్యదర్శిగా నాగరాజు యాదవ్**

**చిన్నకోడూరు, జనవరి 4, ప్రభాతవార్త :** అఖిల భారత యాదవ మహాసభ జిల్లాయూత్‌ప్రధానకార్యదర్శిగా సందేబోయిన నాగరాజు నియామకమయ్యారు. శనివారం అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, గౌరవాధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర యువత అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన సందేబోయిన నాగరాజు మాట్లాడుతూ అఖిత భారతయాదవ మహాసభ యూత్‌ను మరింత పటిష్టం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య,

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పటాన్‌చెరు,జనవరి 4,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 125 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 25 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.



## బీసీలు అంత ఏకం కావాలి

**బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాములు**

**కొడంగల్ రూరల్, జనవరి 4, ప్రభాత వార్త:** శనివారం హైదరాబాద్ ఎల్‌బినగర్‌లో జరిగిన వెనుకబడిన బీసీ కులాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం ప్రారంభించిన, బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాములు మాట్లాడుతు బీసీలు అంత ఏకం కావాలి,జనాభా ప్రతిపదికన బీసీ లు ఎక్కు వగా ఉన్నారని తెలిపారు, అందరు ఏకమైతేనే రాజ్యాధికారం వస్తుందని తెలిజేశారు, బిసిఎఫ్ అనుబంధముగా తెలంగాణ రాష్ట్ర మహాజన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా కూర వెంకటయ్య ముదిరాజ్ ను నియమించారు, అందుకు ఆయన వారికీ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు మహిళా లు బీసీ లు తదితరులు పాల్గొన్నారు

## గురుకుల ప్రవేశం కొరకు 30లోగా దరఖాస్తు చేసుకోండి

**కొందుర్గు ప్రభాతవార్త :** తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల్లో 202526 విద్యా సంవత్సరలో 5,6,7,8, 9, తరగతులలో చ అభ్యర్థులు అడ్మిషన్ కొరకు ఈనెల 30వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని టి ఎస్ ఆర్ డబ్ల్యు ఎస్ ప్రిన్సిపాలు మహమ్మద్ ఖురిషీద్ తెలిపారు. దరఖాస్తు తో పాటు అభ్యర్థులు తమ,తమ,కులము, ఆదాయము, పుట్టిన తేదీ దృవపత్రము, ఆధార్ కార్డు, సంతకము ఆన్లైన్లో పొందుపరచాలని ఆయన కోరారు. వికలాంగులు అయితే అందుకు సంబంధించిన ధ్రువ పత్రము పొందుపరచాలని ఆయన కోరారు. అభ్యర్థులు తాము కోరుకున్న కేంద్రము ఎంపిక చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## హరేకృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి పాఠశాలల సందర్శన



పాఠశాలను సందర్శించిన పౌండేషన్ ప్రతినిధి

**బొంరాస్‌పేట్,జనవరి4,ప్రభాతవార్త ః** హరేకృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ పౌండేషన్ బొంరాస్‌పేట్ మండల బాధ్యులు(ప్రతినిధి) రాజేష్ అధ్వర్యంలో పలుపాఠశాలలను సందర్శించడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్‌లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం రుచి,నాణ్యత గురించి అవసరమైన సూనలు,సలమలు విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు.అల్పాహారంలో ఇప్పటి వరకు అందించిన వాటిలో ఎలాంటి మార్పులు చేయాలనేది ఉపాధ్యాయులు మండల బాధ్యునికి సూచించడం జరిగింది.రాష్ట్రప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 24వేల మంది విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందిస్తున్నందుకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.అల్పాహారం అందించడం వలన పాఠశాలల్లో హాజరుశాతం పెరగడంతోపాటు డ్రాపౌట్స్ కూడ తగ్గడం జరిగిందన్నారు. ఇంచార్జీ ఎచ్ఎం ప్రశాంత్‌కుమార్,బాకారం మల్లయ్య, చంద్రశేఖర్,ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## యాచారంలో మరో రెండు పిఎసిఎస్‌ల కొరకు ప్రతిపాదనలు



కార్యక్రమంలో కొత్త కుర్మ సత్తయ్య, తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, కారింగు యాదయ్య, డైరెక్టర్లు

**యాచారం,జనవరి 4, ప్రభాతవార్త** యాచారం మండల పరిధిలోని మాల్ మేడిపల్లి గ్రామాలలో కొత్త గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోసం ప్రతిపాదనలు చేసినట్టు యాచారం పిఎసిఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్రెడ్డి తెలిపారు. హైదరాబాద్ హెచ్ డి సి సి బి నాంపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పునర్ ప్రక్రియలలో కార్యక్రమం అందులో భాగంగా యాచారం మండలానికి మరో సహకార సంఘం మంజూరు ప్రకటన చేయగా యాచారం సహకార సంఘం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి సభ్యులు మరొకటి కావాలని మండలానికి నూతనంగా రెండు సహకార సంఘాలు మాల్ ,మేడిపల్లిలో ఏర్పాటు జరగాలని సంబంధిత అధికారులకు చైర్మన్ కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. డి సి సి బి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, డీ సి వో సుధాకర్ , డిసిసిబి సీఈవో భాస్కర్ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం అందజేశారు. అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం సీఈఓ నాగరాజు, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, డైరెక్టర్లు పాశ్చ భాష ,కొండ మధుకర్ రెడ్డి, నరేందర్, మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, మద్దెల శశికళ నారాయణ, కొండాపురం కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సిద్దిపేట అర్బన్, జనవరి 4,ప్రభాతవార్త :** సిద్దిపేట వాసవీక్లబ్ 2025కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.శనివారం నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది.అధ్యక్షులుగా మురంశెట్టి కుమార్, ప్రధాన కార్యదర్శిగాచిగుళ్లపల్లిసత్యనారాయణ, కోశాధికారిగా బెజగాం రమేష్,పిఆర్ఓ, గ్రీటింగ్స్ చైర్మన్‌గా మర్యాల వీరేశంలు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో మంచి సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సిద్దిపేట వాసవీక్లబ్‌కు జిల్లాలోనే కాకుండా ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి పేరు ఉందన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గంప కృష్ణమూర్తి, నేతి వేణుకుమార్, మాంకాల నవీన్‌కుమార్, పుల్లూరి శశాంక్, రవి, హరికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తా

**సిద్దిపేట రూరల్, జనవరి 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి అన్నారు.జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలోని ప్రజలకు, యువతకు గ్రంథాలయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో అర్హత సాధించి ఉద్యోగాలను పొందాలన్నారు.జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ గ్రంథాలయాల అభివృద్ధికి పలు తీర్మాణాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, డిఈఓ కమ్యూనిటీ మొబైలిసింగ్ ఆఫీసర్ రంగనాథన్, కార్యదర్శి సుధీర్, సురేష్ పాల్గొన్నారు.



## గ్రామాన్ని సేఫ్‌గా ఉంచడమే లక్ష్యం

**జూదం మద్యపానం నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం**

**పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న చించోడు**

**షాద్ నగర్ రూరల్,జనవరి 5, (ప్రభాతవార్త):** జూదం, మద్యం ఈ రెండు అలవాట్లు ఉంటే చాలు ఎంతటి ధనవంతుడైన ఇట్టే పాతాళానికి పడిపోవడం ఖాయం. పచ్చని సంసారాలు నాశనం చేసుకుంటూ ఎందరో రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ప్రమాదాల బారిన తమ గ్రామంలోని ప్రజలంతా పడకుండా ఉండాలనే దృఢ సంకల్పంతో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలంతా ఏకమై గ్రామంలో జూదం మద్యపానాన్ని పూర్తిగా అరికట్టాలనుకున్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం చించోడ్ గ్రామస్తులంతా కలిసి గ్రామంలో శనివారం ముఖ్య సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా అందరి సమక్షంలో గ్రామ పెద్దలు జూదం మద్యపానం నిషేధిస్తున్నట్లు తీర్మానం ప్రవేశపెట్టడంతో తీర్మానాన్ని ఆమోదిస్తూ గ్రామస్తులంతా సంతోషంతో తమ అభిప్రాయాలను తెలిపారు. అనంతరం ఆదివారం అర్ధరాత్రి నుంచి గ్రామంలో జూదం, మద్యపానం నిషేధించడం జరుగుతుందని అనంతరం గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మిన జూదం ఆడిన కఠిన నిర్ణయాలతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. మద్యం అమ్మినవారికి 50,000, కొన్నవారికి 25000 చొప్పున పెనాల్టీ వేయడం జరుగుతుందని, అదేవిధంగా బహిరంగ ప్రదేశంలో తాగి ఇతరులను దూషించడం, కొట్లాడడం వంటివి చేసిన వారికి 25000, పేకాటలో ఆడుతూ కనిపించిన వారికి 50,000 చొప్పున విధించడం జరుగుతుందని అందుకు అనుగుణంగా తీర్మానాన్ని చేసుకున్నట్లు మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జయంతిని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలి



**కొడంగల్ రూరల్, జనవరి 4, ప్రభాతవార్త:** సావిత్రి బాయి పులె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించలాని ఆదేశించడంతో తొలి మహిళా ఉపాధ్యాయురాలు జయంతిని స్థానిక కొడంగల్ డిగ్రీ కాలేజీ లో జరుకోవటం జరిగింది, ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, స్త్రీ శక్తి సాధాకరిత స్త్రీ ఔనత్యం గురించి, సంఘసంస్కరణ,ఉద్యమాల గురించి,స్త్రీల బాల్య వివాహాలు మొదలైన అంశాల గురించి,వివరిస్తూ విద్యార్థులకు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, అదేవిధంగా మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఉమెన్ ఇంపవర్మెంట్ సెల్ హరి ప్రియా, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ రాంబాబు తెలుగు పండిత్ డిపార్మెంట్ ఇంచార్జ్ మోహన్, అధ్యాపక బృందం అధ్యాపకేతరబృందం విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు.

## ఎంపి మల్లు రవికి కలిసిన ఇప్పలపల్లి కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి, జనవరి 4, ప్రభాతవార్త**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది గట్టు ఇప్పలపల్లి గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనిపై స్పందించిన పార్లమెంట్ సభ్యులు అతి తొందర్లోనే బ్యాంకు మంజూరు చేస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిగొండ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి యువజన కాంగ్రెస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు ఇందికంటి శివకుమార్ గౌడ్ బొడ్డే కిషన్ మధుసూదన్ రెడ్డి కోల సురేష్ మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఇస్తే మాకు భారీగా తరలివచ్చిన ముస్లిం సోదరులు



**శంకర్ పల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** శంకరపల్లి పట్టణంలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన ఇస్తేమా కార్యక్రమానికి రెండవ రోజు ముస్లిం సోదరులు లక్షలాదిగా తరలివచ్చారు. భారీ సంఖ్యలో రావడంతో ప్రాంగణం జనసముద్రమైంది. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇస్తమా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఇస్తేమా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్, పోలీస్ క్యాంపులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఇస్తేమాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, శంకర్ పల్లి తహసీల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఏసీపీ రమణగౌడ్, శంకరపల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన మండల విద్యార్థి

**చిన్నశంకరంపేట,జనవరి 4,ప్రభాతవార్త:** జిల్లా స్థాయిలో సాంఘీక శాస్త్రంలో శనివారం నిర్వహించిన ప్రతిభ పోటీలలో చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని కావేరి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ నెల 20వ తేదిన భాగ్యనగరంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సాంఘీక శాస్త్రం ప్రతిభ పోటీల పరీక్షలలో పాల్గోనన్నున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వాణి కుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి కావేరి, ఉపాధ్యాయుడు లింగయ్యను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అభినందించారు.

## జనవరి 1 నుంచి 7 వరకు సూపర్ వేల్యూడేస్‌పై సాటిలేని ఆదాలు

కొత్త సంవత్సరం ప్రారంభమవుతూకొత్త సంబరాలు భావనను తెస్తుంది. పండగల సమూహాలు ప్రశాంతమైన శ్రీతాకాలం రోజుల కోసం అవసరమైనవి నిల్వచేయడానికి ఇది పరిపూర్ణమైన సమయం. అమేజాన్ ఫ్రెష్ వారి సూపర్ వేల్యూ డేస్ జనవరి 1 నుంచి 7వరకు స్నాక్స్ బెవరేజెస్ పర్సనల్ కేర్ బేబీ కేర్ ప్యాంట్రీ నిత్యావసరా విస్తృత శ్రేణిపై 50 శాతం వరకు తగ్గింపు ఆనందించండి.



లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**వికారాబాద్,జనవరి 04, ప్రభాతవార్త:** మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వికారాబాద్ జిల్లా లోని మండల మహిళా సమాఖ్య హాల్ నందు ఘనంగా లూయిస్ బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి పాల్గొని ప్రసంగించారు. వికారాబాద్ జిల్లాలో 7045 అందులు ఉన్నారని, వారందరికీ లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 4వ తేదీన లూయిస్ బ్రెయిలీ జన్మదిన కార్యక్రమం జరుపుకుంటామని, ఆయన అందులు అందరికీ ఆదర్శప్రాయుడని తెలిపారు. అతను చిన్న వయసులో ఒక మేకు తన కంటిలో గుచ్చుకోవడం వల్ల తన కండ్లు పోగొట్టుకోవడం జరిగిందని, అతను ఎన్నో రకాల బాధలు అనుభవించి అందుల కోసం ఒక ప్రత్యేకమైన ఆరు చుక్కల లిపిని కనుక్కొన్నారని గుర్తు చేశారు. అంధులు సైతం సమాజంలో అందరిలా చదువుకునే అవకాశం ఈ లిపి ద్వారా అందించాడని పేర్కొన్నారు. అందుల పాలిట లూయిస్ బ్రెయిలీ దేవుడయ్యారని కొనియాడారు. అందులకు రెండు లాప్‌టాప్ లు, 4 స్మార్ట్ ఫోన్స్, ఇద్దరికీ వివాహ ప్రోత్సాహ బహుమతులు ఇవ్వటం జరిగిందని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డిపిఎం రామ్మూర్తి మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ అందులను తన లిపి ద్వారా గొప్ప స్థానాల్లో నిలబెట్టారని, ప్రతి సంవత్సరం అతను చేసిన పనుల ద్వారా ప్రపంచం మొత్తం అతని జయంతి వేడుకలు జరపడం జరుగుతుందని పేర్కొన్నారు. డీఆర్‌డీఏ శాఖ తరపున అందులకు పెన్షన్ అందిస్తున్నామని, సదరన్ క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్మెంట్ మర్పల్లి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రవీణ, పరిగి ఆఫీసర్ మెహర్ ఉన్నిసా, వికారాబాద్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వరమ్మ, తాండూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కాంతారావు, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వెంకటేష్, సూపర్వైజర్స్ మహిళా సాధికారత కేంద్రం బృందం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



అయ్యప్ప భక్తులకు అన్నదానం చేస్తున్న డాక్టర్ ముస్తఫా

**షాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** షాబాద్ మండల కేంద్రంలో అయ్యప్ప మాలను ధరించిన భక్తులకు డాక్టర్ ముస్తఫా ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముస్తఫా పాల్గొని మాట్లాడారు. గత ఆరేళ్లుగా అయ్యప్ప భక్తులకు తన వంతుగా అన్నదానం చేయడం జరుగుతుందన్నారు నియమ నిష్ఠలతో పూజలు చేసే ఆయాభక్తులకు అన్నదానం చేయడం ఎంత సంతోషంగా ఉందని భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు అనంతరం అయ్యప్ప భక్తులు అన్నదానదాతను శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ ప్రకృతి వైద్యంతో రోగాలు దూరం



అమృతనిర్గుండి పంపిణీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** పూర్వకాలం నుంచి వస్తున్న సాంప్రదాయ ప్రకృతి వైద్యంతో మొండి రోగాలు సైతం నయమవుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాధవరెడ్డి వంతెన సమీపంలోని అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ ఆశ్రమంలో శనివారం ఆమె దశామృత నిర్గుండి కషాయం ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్‌కెఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల పంచకర్మ విభాగాధిపతి మాజీ ప్రొఫెసర్ డాక్టర్ పంతులు రఘుపతితో కలిసి ఆమె కేంద్రంలో కషాయం పంపిణీని మొదలు పెట్టారు. చైర్‌పర్సన్ పావని మాట్లాడుతూ కరోనా వ్యాధికి మందు కనుగొన్న వంశపారంపర్య ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య ఇక్కడ వైద్యసేవలు అందించడం హర్షదాయకమన్నారు. సాంప్రదాయ వైద్య కేంద్రంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న దశామృత నిర్గుండి కషాయం తయారు చేసిన సింహాచలం లక్ష్మణస్వామిని ఆమె అభినందించారు. రోగులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా చికిత్స అందించాలని నిర్వహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ట్రెడిషనల్ క్యూర్ ఆశ్రమం వ్యవస్థాపకులు నల్లబోతు వెంకటేశ్వర్లు, నాయకులు గాజుల వీరేందర్‌యాదవ్, మహ్మద్ అబ్దుల్‌ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నష్టపరిహారం అందించండి




**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన నిర్వాసితులకు కోర్టులో డిపాజిట్ చేసిన నష్టపరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి సైదులుకి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు కీసరలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ఆమె ఆయనను కలిసి బాధితులకు కోర్టు ద్వారా నష్టపరిహారం త్వరగా విడుదల చేయాలని కోరారు. ఘట్‌కేసర్ తహశీల్దార్ డిఎస్.రజిని, కౌన్సిలర్లు కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, న్యాయవాది కొమ్మిడి రాఘవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు చందుపట్లగూడలో ఉచిత వైద్య శిబిరం

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ చందుపట్లగూడలో ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు నిమ్స్ సీఓఓ సూర్యదేవర నీలిమ ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్ లోని నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో చందుపట్లగూడలోని అంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహిస్తామని తెలిపారు. శిభిరంలో వివిధ రకాల పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. శిభిరంలో పేరు నమోదు చేసుకున్న వారికి రాయితీ కార్డును ఇస్తారని ఈకార్డులో ఆసుపత్రిలో 50 శాతం రాయితీపై వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.



## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట

**కీసర,జనవరి4,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని సంతోష్ నగర్ కాలనీలో మున్సిపల్ నిధులు 5లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీని నంబర్‌వన్ స్థానంలో ఉంచుతానన్నారు.మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు.కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్,వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంని కలిసిన ఏఎంసి డైరెక్టర్ వేణుగోపాల్



**కీసర, జనవరి4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మేడ్చల్ మార్కెట్ కమిటీ ఏఎంసి డైరెక్టర్‌లు వేణుగోపాల్, ఈగ శ్వేత రాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్‌లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం పుష్ప గుచ్ఛాలను అందజేసి శాలువాతో సన్మానించారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

**కీసర,జనవరి4,ప్రభాతవార్త:** ఫిబ్రవరిలో జరుగనున్న కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని ఈ నెల 6వ వేదీన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న తటాకం నారాయణశర్మ అన్నారు.కీసరలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కీసరగుట్ట చైర్మన్‌గా తాను 12వ సారి ప్రమాణ స్వీకారం చేయబోతున్నానని తెలిపారు.ఈ సారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.గత సంవత్సరం కంటే ఈ సారి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## సర్దార్ నగర్ పంచాయతీ సెక్రెటరీని సస్పెండ్ చేయాలి

**సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

**షాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్న సర్దార్ నగర్ పంచాయతీ సెక్రెటరీని సస్పెండ్ చేయాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని షాబాద్ మండల పరిషత్ కార్యాలయం ముందు సర్దార్ నగర్ గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు కట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని తెలంగాణ గ్రామ పంచాయత్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తుందని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో పని చేస్తూ గ్రామ ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా గ్రామానికి సేవ చేస్తున్నారని అలాంటి వారి వేతనాలు అక్రమంగా కట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్న సర్దార్ నగర్ పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి నీ డిమాండ్ చేశారు చేవెళ్ల నియోజకవర్గం లో నోటీసులు ఇచ్చి తొలగిస్తామని బెదిరించిన దాఖలాలు ఇప్పటికీ లేవని కానీ సర్దార్ నగర్ లో మాత్రం కార్మికులకు నోటీసులు ఇచ్చి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ గ్రామపంచాయతీ కార్మికులు నరసింహ, పాపయ్య, శోభ, నరసింహ తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే కృషి వెలకట్టలేనిది

**టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్**



**షాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** మహిళల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ అన్నారు. షాబాద్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ నేతలు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యా యురాలను శాలువాలు పూలమాలతో సత్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్. బి వినోల. గౌతమి. క్రాంతి. రాధిక. జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** పార్టీ కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలనిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండలం బిజెపి మండల అధ్యక్షుల ఎన్నిక అభిప్రాయ సేకరణ షాబాద్ మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్లో మండల అధ్యక్షులు కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యి బిజెపి నూతన మండల అధ్యక్షుల ఎన్నికకు అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది.విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షులు ఎవ్వరైనా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలిపించవలసిన బాధ్యత నూతన మండల అధ్యక్షులదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో షాబాద్ మండల క్రియాశీల సభ్యులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, మాణయ్య, తారక్, విజయ్, నర్సింలు, రవీందర్ రెడ్డి, మహేందర్, సురేష్, ఆయా గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రిన్సిపాల్ గాయత్రి**

**పెద్దేముల్, జనవరి 4, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గొటపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6 నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. 6వ తరగతిలో అన్ని సీట్లకు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తు ప్రింట్ కాపీతో పాటు సంబందిత జిరాక్స్ కాపీలను పాఠశాల పని సమయాలలో సమర్పించాలని అన్నారు. జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 3న హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 13న ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు. 6వ తరగతికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి వరకు మధ్యాహ్నాం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు. ఆసక్తి కల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గాయత్రి కోరారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18000 ఇవ్వాలి

**మంత్రి సీతక్కకు వినతి**



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘాలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 4) :** కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.రాజు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశా వర్కర్లను నమ్మించి మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాలలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికుల గురించి చర్చించి సమాన పనికి సమానవేతనం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి, నాయకులు సునీత, లలిత, రాధిక, కేతన, పావని, షకీల, సుమలత, సునీత, పుష్ప, శ్రీదేవి, విజయ, సీఐటీయూ నాయకులు బీస సాయిబాబ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్, రైతు సంఘం నాయకుడు పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**షాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని మాజీ సర్పంచ్ జయమ్మ సుదర్శన్ అన్నారు శనివారం మండల పరిధిలోని ముద్దెముగూడా గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో గ్రామస్తులత కలిసి శోభాయాత్రతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవద్గీత చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిని మనిషి మనిషిలా బతకడం నేర్పేదే భగవద్గీత అన్నారు. గీతను చదవడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం కలుగుతుందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ సైతం గీతం అనుసరించి శాంతిమార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చాడని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింలు, ప్రతాపరెడ్డి, వెంకటేష్ గౌడ్, రామచంద్రయ్య, సురేష్, పురుషోత్తం, శేఖరయ్య, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. చదువులతల్లి-భారతదేశ తొలి మహిళా ఉపాధ్యయురాలు సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది మహిళా ఉపాధ్యాయురాళ్లు మైత్రేయి, ఫ్రాని న, పద్మావతి, సుభాషిణి, కృష్ణవేణిలను పూలదండ, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన నర్సింలుయాదవ్



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్

**శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ కలిసి అభినందనలు తెలియజేశారు. శనివారం మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పలువురు నాయకులతో కలిసి వెళ్లి మంత్రి కోమటిరెడ్డిని శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపి మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాల వరకు మెట్రో రైల్‌ను పొడిగించటానికి ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకున్నందున సిఎంతో పాటు మంత్రికి ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, నర్సింలు, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## గోరక్షకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**-బిజెపి అధ్యక్షులు హనుమాన్ డిమాండ్**

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** అక్రమంగా గోవులను జంతువధశాలకు తరలిస్తున్న వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించిన గోరక్షకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎల్లివేయాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఘట్‌కేసర్‌లో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31న కొందరు బీబీనగర్ మండలం కొండమడుగు పశువుల సంత నుంచి ఆవులను కొనుగోలు చేసి బహుదూర్‌పురలోని స్లాటర్‌హౌస్‌కు తరలిస్తున్న వాహనాన్ని ఘట్‌కేసర్ బైపాస్ రహదారిపై ఆపే ప్రయత్నం చేసిన గోరక్షకులపై పోలీసులు కేసు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. గోవధ నిషేధ చట్టాలను అమలు చేయాల్సిన పోలీసులు ప్రతి మంగళవారం ఆవులను సంతలో కొనుగోలు చేసి జంతువధశాలకు తరలిస్తుండగా చోద్యం చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఘట్‌కేసర్‌కు చెందిన గోరక్షకుడు వినయ్‌కృష్ణను తన ఇంటి నుంచి ఏలాంటి సమాచారం ఇవ్వకుండా పోలీసులు అదుపులోకి తీసుకొని వెళ్లి కోర్టుకు రిమాండ్ చేశారని స్వార్థం ఒక రాజకీయ పార్టీ నాయకుల ఒత్తిడి, మెప్పు పొందడం కోసం శనివారం భరత్, మనీష్, శివసాయిలను పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్ చేయడంతో పాటు మరోముగ్గురిని ఎఫ్‌ఐఆర్‌లో చేర్చడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గోవధ మాఫియాను నడిపిస్తున్న ఎంఐఎం ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకొని హిందువుల మనోభావాలు దెబ్బతీయకుండా అక్రమంగా నడుస్తున్న గోవధ శాలలను మూసి వేయాలన్నారు. వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న గోవుల వాహనాను తనిఖీ చేయడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేయాలని, గోరక్ష చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**నర్సాపూర్ జనవరి 4. ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే, జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం తో పాటు,ఉపాధ్యాయునిలు భవాని , మంజుల, అఫ్రిన్ ఫాతిమా,సునీత, ఉపాధ్యాయులు మల్లయ్య , శ్రీనివాస్ రావు, శేఖర్, శివశంకర్ , శ్రీనివాస్ ,ఉపేందర్ , హైదర్ హుస్సేన్, షరీఫ్ , రాధాగోపాల్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు